అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 11 ఫిబ్రవరి 2025 పేజీలు : 04

ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

రైతులకు విద్యుత్ ట్రాన్ఫార్మర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి పల్లె

న- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.

- రైతు వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్
- 40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు పంపిణీ
- నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ప్రారంభం

కొత్త చెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.

రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు ది రైతు సంక్షేమ ప్రభుత్వం మని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు కొత్తచెరువు మండల కేంద్రంలో రైతులకు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ కార్యక్రమం తో పాటు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. సోమవారం కొత్తచెరువు బుక్కపట్నం పుట్టపర్తి చెందిన రైతులకు 1.72 కోట్లు రూపాయలు విలువచేసే 40 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అందించామని గొప్పగా చెప్పుకొనే విధంగా ఇది మంచి ప్రభుత్వం అని చెప్పుకోవడానికి ఇదే నిదర్శనం అన్నారు. . ఈ ఖర్చును ప్రభుత్వమే భరించి రైతుల నుంచి సర్వీస్ కు రూ. 10,600 లు మాత్రమే వసూలు చేస్తోందని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యుత్ ఏ ఈ కార్యాలయం 23 లక్షలతో భవనాన్ని నిర్మించామని అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని తెలిపారు. వైసిపి పాలనలో విద్యుత్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని పేర్కొన్నారు. దేశంలో 70 శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని గుర్తు చేశారు. పూర్వం రైతులు పాడిపంటలతో కుటుంబాలు కలకలలాడేటివి నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రైతులు వ్యవసాయ సాగు పెట్ట లేక పెట్టుబడులు పెట్టలేక వెనుకడుగు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ పెట్టుబడి తో లాభసాటి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులు అందజేస్తామని తెలిపారు. . విద్యుత్ సర్వీసులు ,ట్రాన్స్ఫార్మర్లు కావాల్సి న రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొస్తే తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఈ శివ రాముడు, ఏఈ లు వెంకటేష్ నాయక్, చంద్ర నాయక్, శ్రీనివాసులు ,టీడీపీ మండల నాయకులు కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ మల్లిరెడ్డి, విజయ్ కుమార్ ,టీడీపీ సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ ,బంగారు కృష్ణమూర్తి, వల్లపు సోమశేఖర్ ,భైరాపురం సర్పంచ్ రవి, కేశాపురం లక్ష్మీనారాయణ రెడ్డి మరవ కుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ .. కొత్త చెరువులో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం 2025 క్యాలెండర్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆవిష్కరించారు .

ఊరికిచ్చిన మాట కోసం హస్తినకు కాలవ

ఎన్‌హెచ్‌ఏ ఛైర్మెన్ సంతోష్‌కుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ, ఎంపి అంబిక

ఎన్‌హెచ్‌ఏ ఛైర్మెన్‌ను కలిసి సమాచా రం వివరించి వస్తున్న ఎమ్మెల్యే, ఎంపి

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ ఊరికి ఇచ్చిన మాట కోసం ప్రజలకు ఇచ్చిన హామీ కోసం ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివా సులు హస్తినాకు చేరి డిల్లీ తలుపు తట్టారు. తనకున్న పరిచ యా లతో గ్రామ సమస్యకు ఓ చక్కటి పరిష్కారం మార్గం చూప దానికి ప్రయత్నిస్తున్నారు. అనంతపురం ఎంపి అంభికా లక్ష్మీనారా యణ, టిడిపి మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగల్లి రాజులతో కలిసి సోమవారం ఢిల్లీలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మెన్ సంతోష్‌కుమార్‌యాదవ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన వెంటనే స్పందిస్తూ బెంగళూరు రీజినల్ ఆఫీస్ అధికారితో ఫోన్‌లో మాట్లా డారని ఎమ్మెల్యే కాలవ వివరించారు. ప్రజల అవసరాల దృష్ట్యా సంబంధిత ఫ్లై ఓవర్ నిర్మాణం డిజైనింగ్‌లో అవసరమైన మార్పులు చేస్తూ సవరణ నివవేదిక పంపాలని ఆదేశి ంచినట్లు తెలిపారు. ప్రజా సమస్యను ఆయన ఎంతో ఆసక్తిగా వినడంతో పా టు వెంటనే చర్యలకు ఆదేశించడం పట్ల ఛైర్మెన్‌కు కాలవ కృతజ్ఞతలు తెలిపారు.

వివరాల ప్రకారం :

డి.హీరేహాళ్ మండల కేంద్రం మీదుగా వెళ్లే జాతీయ రహదారి అంశంపై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. బళ్ళారి -బెంగళూరు ప్రధాన నగరాలను కలిపే ఈ మార్గ మధ్యలో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్నారు. సిమెంట్ పిల్లర్స్‌తో ఫ్లై ఓవర్ లా కాకుండా మట్టితో నిర్మిం చడం వల్ల గ్రామం రెండు భాగాలుగా విడిపోతుందని స్థానికు లు ఆందోళన చెందుతున్నారు. ఒకే గ్రామంలో స్థానికులను వేరుచేసినట్లు అవుతుందని, గ్రామానికి కూడా మంచిది కాదంటూ విచారం వ్యక్తపరుసూనత వస్తున్నారు. ఈ వివాదంపై గతంలో పలుమార్లు ప్రత్యక్ష ఆందోళనకు దిగారు. స్థానిక అధికారులు సర్దిచెపుతూ అప్పటికప్పుడు ఆందోళన విరమింప చేస్తూ వచ్చా రు. అయితే శాశ్విత పరిష్కారం మాత్రం లభించలేదు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం తో సమస్య ను ఆ నియోజకవర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ఎమ్మెల్యే ఆద్వర్యంలో మండల కేంద్రంలో సంబంధిత అధికారు లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానికులు ముక్కుమ్మడిగా మట్టి బ్రిడ్జి నిర్మాణాన్ని వ్యతిరేకించారు. సిమెంట్ పిల్లర్లతో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యకు తమ స్థాయిలో నిర్ణయం తీసుకోలేమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు తెలియజేశారు. ఢిల్లీలో అత్యున్నతస్థాయి అధికారులు సవరణ ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుందని వివరిం చారు. ఈ సమస్యను ఢిల్లీ పెద్దత దృష్టికి తీసుకెళతామని సభకు ఆనా డు కాలవ హామీ ఇచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న పార్టీనే అధికారంలో ఉన్నం దున గ్రామస్థులు కల నెరవేరవచ్చని ఆశాభావం వ్యక్తపరి ంచారు. గ్రామస్థుల కోరిక మేరకు ఎమ్మెల్యే నేడు ఢిల్లీ వెళ్లడంతో పాటు సానుకూలం నిర్ణయంతో త్వరలో తమ ఆశయం ఫలించవచ్చునని స్థానికులు విశ్వాసం వ్యక్తపరుస్తున్నారు.

కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

ఎమ్మెల్యే, ఎంపి ఎన్‌హెచ్‌ఏ 150ఏ ఫ్లై ఓవర్ అండర్‌పాస్‌ను ప్రజల కోరిక మేరకు మంజూరు చేయించినందుకు డి.హీరేహాళ్ గ్రామ ప్రజలు, కర్ణాటకలోని 20 గ్రామాలకు చెందిన ప్రజల తరుపున ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్, తెదేపా మండల కన్వీనర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఢిల్లీలో ఎన్‌హెచ్‌ఏ ఛైర్మెన్‌ను కలిసి తిరిగి అండర్‌పాస్‌కు రీ ఎస్టిమేషన్‌తో పనులు పూర్తి చేయాలని కోరడంతో ఆయన స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఆయనకు కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.

తూతూమంత్రపు తనిఖీలు

తూకాల్లో మోసాలకు చెక్ పెట్టేనా..!

- అక్రమాలు జరిగింది..రైతుల నష్టపోయింది వాస్తవమైనా చర్యలు శూన్యం
- మొన్న చాబాల, నిన్న ఆమిద్యాలలో బట్టబయలైన తూకాల్లో మోసాలు
- యంత్రాలు తనిఖీలుచేసి చేతులు దులుపుకొంటున్న తూనికలు, కొలతలశాఖ
- కేసులు నమోదు చేయకుండా హెచ్చరికలతో సరిపెట్టుకోవడంపై విమర్శలు

ఆమిద్యాల గ్రామంలో తూనికలు, కొలతలశాఖ అధికారులు తూనికల యంత్రాలను పరిశీలిస్తున్న దృశ్యాలు (ఫైల్ ఫోటోలు)

ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

తూనికలు, కొలతలశాఖ అధికారుల తూతూ మంత్రపు తనిఖీలు తూకాల్లో మోసాలకు చెక్ పెట్టగలుగుతాయా అన్న ప్రశ్నలు తలెత్తున్నాయి. తూనికలు, కొలతల్లో మోసాలు ఇటీవలి కాలంలో పెరిగిపోయి వినియోగదారులు, రైతులు నష్టపోతున్నా సంబంధితశాఖ అధికారులు సరైన రీతిలో స ్పందించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మోసాలు బయటపడి వినియోగదారులు, రైతులు ఆందోళనకు దిగిన తరువాత మాత్రమే ఆశాఖ అధికారులు అలా వచ్చి ఇలా తనిఖీలు చేసి వెళ్లిపోవడం పరిపాటిగా మారిందని ప్రజలు మండి పడుతున్నారు. వివరాల్లోకి వెళితే...రబీ పంట కాలంలో సాగైన కంది, పప్పుశెనగ తదితర పంటలు రైతుల చేతికిరాగా వాటిని రైతులు అమ్ముకొంటున్న విషయం తెలిసిందే. గ్రామాల్లోని కొందరు దళారీల అవాతరమెత్తి వ్యాపారుల కొమ్ముకాస్తూ తూకాల్లో మోసాలతో రైతుల శ్రమ దోచుకొంటున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో గత ఏడాది డిసెంబర్ 19న కందుల కొనగోళ్ల తూకాల్లో భారీ మోసం రైతుల అప్రమత్తతో బట్టబయలైన విషయం తెలిసిందే. వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాటా యంత్రాల్లో రిమోట్‌తో నడిచే చిప్‌లను ఏర్పాటు చేసి రైతులవద్ద క్వింటాల్ పేరుతో ఏకంగా 24 కేజీలు అదనంగా దోచుకున్న విషయం రైతుల్లో కలకలం రేపింది. ఈ ఘటన మరువక ముందే ఈనెల 6వ తేదీన మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో కొందరు వ్యాపారులు, దళారీలు కుమ్మక్కై పప్పుశెనగ కొనగోళ్ల తూకాల్లో మోసాలకు పాల్పడటం వెలుగులోకి వచ్చింది. క్వింటాల్‌కు 12 కేజీలు అదనంగా దోచుకొంటున్న విషయాన్ని రైతులు పసిగట్టి వ్యాపారులను నిలదీశారు. ఇలా రోజుకు ఒక చోట రైతుల నుండి పంటల కొనగోళ్ల సమయంలో వ్యాపారులు చేస్తున్న తూకాల్లో మోసాలు బయట పడుతున్నా తూనికలు, కొలతలశాఖ అధికారులు అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తూకాల్లో మోసాలు చేసింది, చేస్తున్నదెవరో స్పష్టంగా పత్రికలు, టీవీ ఛానళ్లలో కథనాలు వచ్చినా అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోకుండా అధికారులు కేవలం హెచ్చరికలతో సరిపెట్టుకుంటున్నారని రైతులు మండి పడుతున్నారు. ఆమిద్యాల గ్రామంలో శనివారం పర్యటించిన తూనికలు, కొలతల శాఖ అధికారులు రైతులు, దళారీల వద్ద ఉన్న తూనికలు, కొలతల యంత్రాలను తనిఖీచేసి ధృవీకరణ పత్రాలు ఇవ్వడం మినహా తూకాల్లో మోసపోయిన రైతులను కలిసి వారివద్ద నుండి ఫిర్యాదులు తీసుకొని కేసులు నమోదు చేయలేదని విమర్శిస్తున్నారు. చిన్న చిన్న బేకరీలు, వా ్యపారస్తులపై తూకాల్లో 100, 200 గ్రాములు తక్కువ తూకాలతో వినియోగదారులను మోసం చేస్తున్నారని కేసులు నమోదు చేసి అపరాధ రుసుం వసూళు చేసే తూనికలు, కొలతల శాఖ అధికారులు ప్రతినిత్యం వందలు, వేల క్వింటాళ్ల మేర గ్రామాల్లో జరిగే పంట కోనగోళ్లలో మోసాలపై మాత్రం ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా తూనికలు, కొలతలశాఖ అధికారులు తూకాల్లో మోసాలపై ఉక్కుపాదం మోపి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటారో లేక షరా మామూలే అన్నట్టు తూతూ మంత్రపు తనిఖీలతో సరిపెట్టుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

అర్బన్ పంచాయతీల్లో ఆరు నెలల్లోనే రూ.6 కోట్లతో అభివృద్ధి

- గత ఐదేళ్లలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా రోడ్డు వేయలేదు
- కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి
- రుద్రంపేటలోని విశ్వశాంతినగర్‌లో సిసి రోడ్డుకు భూమిపూజ - అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

గత ఐదేళ్ల వైసిపి పాలనలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా రోడ్డు వేయాలన్న ఆలోచన చేయలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ విమర్శించారు. సోమవారం రుద్రంపేట పంచాయతీలోని విశ్వశాంతినగర్‌లో సిసి రోడ్డుకు ఆయన భూమిపూజ చేశారు. 20 లక్షల జెడ్‌పి నిధులతో ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అధికారులు, స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో 4 పంచాయతీల్లో 6 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అంతేకాకుండా రుద్రంపేట-తగరకుంట మార్గంలో గత ఐదేళ్లలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. కేవలం 6 నెలల్లోనే రోడ్డు పూర్తి చేసినట్లు వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతగా వుండాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. వీధిలైట్లు, డ్రైనేజీలు, చెట్ల పెంపకం వంటివి కూడా చేపట్టాలన్నారు. రుద్రంపేట పంచాయతీని ప్రగతి వైపు నడిపిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గడ్డం సుబ్రమణ్యం, ఎంపిడిఒ దివాకర్, టిడిపి నాయకులు భక్తవత్సలంనాయుడు, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, బోయపాటి బాలప్ప, రుద్రంపేట పంచాయతీ టిడిపి అధ్యక్షులు ఎస్ఎం బాషా, మారుతికుమార్‌నాయుడు, నాగభూషణం, జయరాంనాయక్, వడ్డే వెంకటరాముడు, దాదు, కదిరపపన, గోపాల్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, రజక కార్పోరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

చాకలి నరసింహులు దాడి వెనుక పరిటాల కుటుంబ హస్తం

- దాడి చేసి బాధితుడిపైనే కేసు నమోదు చేస్తారా - పోలీసులు ఆత్మగౌరవంతో పని చేయండి - తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలోని గుంతపల్లిలో చాకలి నరసింహులుపై దాడి వెనుక పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు ఉ న్నారని వారి ప్రోత్సాహంతోనే దాడి చేశారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. చంద్రబాబు ఇచ్చిన అపద్దపు హామీలతో ప్రజలు మోసపోయారా, చంద్రబాబు ప్రజలను మోసగించారా, ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్యాన్ని మోసగించిందా అని తేలాల్సి ఉన్న సమయంలో చంద్రబాబు ప్రజలకు అపద్దాలు చెప్పి మోసగించారని తేలిపోయిందన్నారు. బుద్ధి ఉంటే చంద్రబాబుకి పరిటాల సునీతకు ఓట్లు వేయకూడదన్న భావనకు ప్రజలు వచ్చారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో హంద్రీనీవా కాలువ కాంక్రీట్ లైనింగ్ టెండర్ల ద్వారా వంద కోట్లు దండుకునే ప్రయత్నానికి పరిటాల కుటుంబం సిద్ధమైందన్నారు. హంద్రీనీవా లైనింగ్ ద్వారా 5 లక్షల ఎకరాల్లో హిందూపురం పార్లమెంట్ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితి ఏర్పడినా కమీషన్ల కక్కుర్తి కోసం పరిటాల కుటుంబం లైనింగ్ పనులకు మొగ్గుచూపిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులను చైతన్యం చేయడంలో భాగంగా 12వ తేది తూముచర్లలో సభ ఏర్పాటు చేశామన్నారు. సభను అడ్డుకోవాలన్న ఉద్దేశ్యంతో వైసిపిలో చురుకైన నాయకుడు గుంతపల్లి చాకలి నరసింహులుపై టిడిపికి చెందిన చెన్నప్ప, శ్రీరాములుతోపాటు మరో నలుగురు దాడి చేశారన్నారు. అయితే బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కొత్త డ్రామాకి తెరలేపి చెన్నప్ప కూడా గాయపడినట్లు డాక్టర్ల సహకారంతో పోలీసులచే కౌంటర్ కేసు నమోదు చేయించారని విమర్శించారు. నరసింహులుకి దాడి జరిగిన సమయంలో తీసిన వీడియోలలో చెన్నప్పకు ఎలాంటి గాయాలు కనిపించ లేదని ఫోటోలను వీడియోలను ఈ సందర్భంగా ఆయన విలేకర్లకు ప్రదర్శించారు. పోలీసులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆత్మగౌరవంతో పని చేసి కౌంటర్ కేసులు ఉద్దేశ పూర్వకంగా నమోదు చేయకుండా బాధితుల పక్షాన నిలబడాలని ఆయన సూచించారు. చాకలి నరసింహులుపై జరిగిన దాడిపై సంపూర్ణ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రికి, డిజిపిని డిమాండ్ చేస్తున్నామని, అక్రమ కేసులు నమోదు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకోండి

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక.. - గుంతపల్లి ఘటనను రాజకీయం చేసి మాపై నెట్టుతారా..?

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, ఫిబ్రవరి 10, (ప్రభాత వార్త బ్యూరో)

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను రాజకీయం చేస్తూ.. మా కుటుంబంపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనలో రెండు వైపుల వారికి గాయాలయ్యాయని.. దానిని మేము వైసీపీ చేసిన దాడిగా చెప్పలేదన్నారు. గతం నుంచి వారి మధ్య మనస్పర్థలు, వ్యక్తిగత కారణాలతో గొడవ పడితే తెలుగుదేశం పార్టీకి, పరిటాల కుటుంబానికి ఆపాదిస్తారా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని దాడులు చేశారో.. ఎంత మంది మీద అక్రమ కేసులు పెట్టించారో లెక్కే లేదన్నారు. పైగా పోలీసుల గురించి, పోలీస్ వ్యవస్థ గురించి ప్రకాష్ రెడ్డి మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. పోలీస్ వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థల్ని నాశనం చేయడంతో పాటు వాటిని మీ స్వార్థం కోసం వాడుకున్న సంగతి మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ ఇప్పుడు నిద్రలేచి కబడ్దార్ అంటూ అరుస్తున్నారని సునీత ఫైర్ అయ్యారు. గతంలో మీరు చేసిన వాటి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బాగుంటుందన్నారు. సభ్యత, సంస్కారం ఉంది కాబట్టి చెప్పడం లేదన్నారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని అరాచకాలు, దౌర్జన్యాలు చేసినా వాటిని పట్టించుకోకుండా తాము నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రమే దృష్టి పెట్టామన్నారు. అదే మీరు చేసిన వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆలోచన వచ్చినా.. లేదా మీరన్నట్టు రాజకీయంగా చూడాల్సి వస్తే ఆ కథ వేరేలా ఉంటుందన్నారు.

నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం ఓ వైపు ప్రకాష్ రెడ్డి, ఇంకో వైపు గోరంట్ల మాధవ్ ప్రాకులాడుతున్నారని.. వారిలో వారికే పొసగక అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న సంఘటనలు జరిగితే దానికి రాజకీయాల్ని ఆపాదించుకుంటూ అమాయక కార్యకర్తల్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న గొడవలు జరిగినా వాటిపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.

ప్రారంభమైన 29వ బ్రహ్మోత్సవాలు

రాయదుర్గం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

స్వామివారి ధ్వజారోహణ నిర్వహిస్తున్న అర్చకులు

రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం గ్రామ సమీపాన వెలసిన విప్రమలై లక్ష్మీనవనరసింహస్వామి 29వ బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షులు రామూర్తిస్వామీజీ గారి చేతులమీదుగా ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యశర్మ వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజారోహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఉదయాన్నే లక్ష్మీనరసింహసస్వామికి పంచామృతాభిషేకం, శ్రీ భాగవత్ వాసుదేవ పుణ్యాహము, రక్షాబంధనము, అంకురార్పణ, కళశస్థాపనారాధన, ధ్వజారోహణ, బేరితాడన మహామంగళహారతి మరియు తీర్థప్రసాద వినియోగం గావించారు. అలాగే నేడు దీక్షామాలధారణ, స్వామి వారి కళ్యాణోత్సవం, 12వ తేదీన రథాంగహోమము, మడుగుతేరు నిర్విహిస్తున్నట్టు కమిటి కభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి.టి.తిప్పేస్వామి, కె.ధర్మారెడ్డి, జి.ఎన్.నరసిహులు, జి.సత్యనారాయణ, బి.గురురాఘువేంద్రప్రసాద్, సి.వెకటేశులు, కమాలాక్షుడు తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనతను అరికట్టేందుకు అల్బెండజోల్..

డి.హిరేహాళ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న వైద్యాధికారి శ్రావణ్‌కుమార్

చిన్నారుల్లో రక్త హీనతను అరికట్టేందుకు అల్బెండజోల్ మాత్రలు మింగిస్తున్నట్లు వైద్యాధికారి శ్రవణ్ కుమార్, నాజనీన్ తెలిపారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను పురస్కరించుకొని డి.హిరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగనవాడి, ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలల్లోని ఒక సంవత్సరం నుండి 19సంవత్సరాల విద్యార్థుల్లో రక్తహీనత చోటు చేసుకోకుండా అల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు వైద్యులు వివరించారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారులు మడనహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యులు శ్రీనివాస్‌తో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మొత్తం చిన్నారులు 7946 మంది కాగా అందులో 7645 మంది చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగినది, మిగిలిన చిన్నారులకు తిరిగి ఈనెల 17న అల్బెండజోల్ మాత్రలు మింగించినట్లు వారుచెప్పారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్‌పి భువనేశ్వరి, ఆరోగ్య కార్యకర్త పార్వతి, ఆశా కార్యకర్త భాగ్యమ్మ పాల్గొన్నారు.

పట్టాభి రాముడికి 40కిలోల గంట అందించిన బెంగళూరు భక్తుడు.

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

గంటను అందిస్తున్న బెంగళూరుకు చెందిన భక్తుడు

పట్టణంలోని కోటలో వెలసిన అతి పురాతన శ్రీ పట్టాభి రాముడి బ్రహ్మోత్సవాల్లోభాగంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతో బెంగళూరు నగరానికి చెందిన రాజేంద్ర నాయుడు అనే భక్తుడు 40కిలోల గంట, రెండు పెద్ద చేతి గంటలు స్వామి వారికి అందించారు. ఆలయ కమిటి అధ్యక్షులు దేవినేని అవినాష్ చౌదరి, ఆలయ కమిటి సభ్యులు, ఆలయ అర్చకులు గంటలను పల్లకిలో ఊరేగించి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజేంద్రనాయుడు గతంలో అయోధ్య బాల రాముడికి సైతం బారీ గంటను అందించారు. నేడు పట్టాభిరాములకు అందించడం చాలా సంతోషమని, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పట్టాభిరాముడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు అందించాలి...సిపిఐ

కణేకల్లు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

మండలంలో ఉన్న పేద ప్రజలకు ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు అందించాలని సిపిఐ పార్టీ నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గౌస్‌పీర్ మాట్లాడుతూ రాష్ట్ర సిపిఐ పార్టీ ఆదేశాల మేరకు ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం నుండి ఇంటటి స్థలాలు ఇవ్వాలని కణేకల్లు మండల వ్యాప్తంగా సిపిఐ నాయకులు ప్రతి గ్రామం, ప్రతివాడ తిరిగి ఇంటింటింకి వవెళ్లి స్థలం లేని వారిని గుర్తించి వారి ద్వారా ఆర్జీలను రాయించుకోవడం జరిగిందన్నారు. అలాగే ఇంటి స్థలాలు లేని వారిని తీసుకొని తహసీల్దార్ కార్యాలయంలో అర్జీలు కూడా సమర్పించామన్నారు. ఇచ్చిన ఆర్జీలను త్వరితిగతిన పరిశీలన చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కణేకల్లు మండలసహాయ కార్యదర్శులు ముళ్ల శర్మాస్‌వలి, ఎస్.బషీర్ అహ్మద్, పట్టణ ఇన్‌చార్జ్ జిఎం.బాష, కణేకల్లు పట్టణ సహాయ కార్యదర్శి బార్‌కి హనుమేష్, కణేకల్లు మైనారీస్ట సోదరులు టైలర్ ఇషాక్, ఎస్ఎఫ్ఐడబ్ల్యు మహిళా కణేకల్లు మండల సహాయ కార్యదర్శి ఎం.శర్మాస్ బి, కణేకల్లు మండల అధ్యక్షురాలు పి.హసీనా, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడే శ్రీ రంగనాథస్వామి ఉత్సవ వేడుకలు

బెలుగుప్ప, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

శ్రీరంగనాథస్వామి మూల విరాట్

మండల పరిధిలో శ్రీ రంగపురంలో వెలిసిన శ్రీ రంగనాథస్వామి ఉత్సవ వేడుకలు రెండు రోజులు 11, 12న ఉత్సవ వేడుకలు నిర్వహిస్తామని గ్రామ పెద్దలు, ప్రజలు, పూజారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 11న ఉదయం సుప్రభాత సేవ, గణపతి ఆరాధన, నవగ్రహ ఆరాధన, ధ్వజస్తంభ అభిషేకాలు, నందిపూర్ణాహుతి, నవగ్రహ హోమం, గణపతి హోమం, సాయంత్రం అన్నతర్పణ, 12న ఉదయం శ్రీదేవి భూదేవి సమేతంగా రంగనాథస్వామి కళ్యాణోత్సవం, సాయంత్రం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి తెలిపారు. కావున అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

బెలుగుప్ప, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మాత్రలను వేస్తున్న డాక్టర్ కార్తిక్ కుమార్‌రెడ్డి

మండల పరిధిలోని అనిమిరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో అంగన్‌వాడీ సెంటర్లు, వైద్యాధికారి డాక్టర్ కార్తిక్ కుమార్‌రెడ్డి, లేడీ డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో జాతీయ నుళిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. 0 నుంచి 19 సంవత్సరాలు వయస్సు ఉన్న పిల్లలకు నుళిపురుగులను నివారించడానికి ఆల్ బెండ జోల్ మాత్రలను పంపిణీ చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం, శుభ్రతపై అవగాహన కల్పించారు. మండలంలో అంగన్‌వాడీ సెంటర్స్, ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రైవేట్ స్కూల్స్, కాలేజెస్, కెజిబివి పాఠశాల, విద్యార్థులకు మండలంలో 6547 మందికిగాను 6345 మందికి మాత్రలను పంపిణీ చేశామని తెలిపారు. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులకు నుళిపురుగులను నివారించడానికి ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ విజయ్‌కుమార్, సూపర్‌వైజర్లు వసంత, పబ్లిక్ హెల్త్ నర్సు సరోజ, సూపర్‌వైజర్ వెంకటరమణ, ఆశావర్కర్లు, ఎంపిఎల్‌హెచ్ నర్సులు, అంగన్‌వాడీ అధికారులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువ నాయకుని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కూటమి నాయకులు

పాఠశాల విద్యార్థులకు పెన్నులు నోటుబుక్కులు అందిస్తున్న దృశ్యం.

శెట్టూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో కూటమి నేతలు యువ నాయకుడు సెట్టూరు ఇంచార్జ్ దేవినేని ధర్మతేజ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా నాయకులందరూ కలిసి కే కట్ చేసి తర్వాత స్థానిక పాఠశాల నందు పిల్లలకు నోట్ బుక్కులు పెన్నులు నాయకుల చేత తమనాయకుని జన్మదినసందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు ఈసందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ దేవినేని ధర్మతేజ పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలని మండల వ్యాప్తంగా చేస్తున్నామని ఇలాంటి పుట్టినరోజులు తమ యువ నాయకుడు ఎన్నెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి దేవస్థానంలో తమ యువ నాయకుని పేరు మీద అర్చన చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం కన్వీనర్. గిళి. తిప్పేస్వామి. జిల్లా కార్యదర్శి రామరాజు మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్. ములకలేడు ఎంపీటీసీ లింగప్ప.జనసేన నాయకుడు రామలింగ. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త తలారి రంగయ్యకు ఘన సన్మానం

వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తలారి రంగయ్యను సన్మానించిన నూతన మండల కన్వీనర్లు

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 10 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని నూతనంగా ఎన్నికైన 5 మండల కన్వీనర్లు కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య నీ సోమవారం రోజున వైఎస్ఆర్సిపి పార్టీకార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన మండల కన్వీనర్లు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి నియోజవర్గం వరకు ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ కోసం అనుక్షణం పరితపించే బడుగు బలహీన వర్గాలకు పదవులు రావడానికి కృషి చేసిన కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య . వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుండి నిస్వార్థసేవలు చేసిన ఎంతోమంది వైఎస్ఆర్సీపీ కార్యకర్తలను గుర్తించి మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ప్రతి వైఎస్ఆర్సిపి సామాన్య కార్యకర్త తల ఎత్తు కోనేలా చేసిన తలారి రంగయ్య కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన నూతన మండల కన్వీనర్లు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మండలాల ఎంపీటీసీలు కౌన్సిలర్లు సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

కనగానపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

కార్యక్రమంలో పాల్గొన్న ఎం.ఈ.ఓ అరుణమ్మ ,డా.భానురేఖ

మండలంలోని అన్ని అంగన్వాడి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 6430 మంది 96.22 శాతం విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారులు డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ భానురేఖ లు మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులు వేసుకుంటే కడుపులోని నులిపురుగులు చనిపోయి పిల్లల శారీరక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె.అరుణమ్మ, ఎంపీహెచ్ఈఓ మనోహర్ బాబు, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సిడబ్ల్యుసి సభ్యురాలు శ్రీమతి లక్ష్మిదేవి వర్ధంతి

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :

మాజీ సి డబ్ల్యూ సి సభ్యురాలు శ్రీమతి లక్ష్మిదేవి

మాజీ మంత్రి మాజీ సిడబ్ల్యుసి సభ్యురాలు శ్రీమతి లక్ష్మీదేవి 15వ వర్ధంతి వేడుకలను ఈనెల 11వ తేదీ నిర్వహిస్తున్నట్లు లక్ష్మీదేవి తనయుడు మాతృదేవోభవ సంస్థ అధ్యక్షుడు కేబి శ్రీధర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శ్రీమతి లక్ష్మీదేవి కోడలు చందన శివాజీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం కంబదూరు శ్రీమతి లక్ష్మీదేవి ఘాటు వద్ద నివాళులు అర్పిస్తామని, అనంతరం 10:30 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న శ్రీమతి లక్ష్మీదేవి విగ్రహానికి పూజలు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటిస్తామని తెలిపారు. కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో సుదీర్ఘకాలం రాజకీయం చేసి నియోజకవర్గ అభివృద్ధిలో తన కంటూ ఒక పేరు ప్రఖ్యాతులను గడిచిన లక్ష్మీదేవి అభిమానులు నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

కల్లు గీత మద్యం షాపులు బినామీలకు..

హిందూపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ పాలసీ చరిత్రలో తొలిసారిగా టిడిపి సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు 50 లైసెన్స్ ఫీజు రాయితీతో మద్యం షాపులు కేటాయించాలని నిర్ణయించగా అవి కూడా బినామీల పాలు అయ్యాయి. హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో హిందూపురం టౌన్, కిరికెర, చిలమత్తూరు కేంద్రాలుగా ఈడిగ కులస్తులకు ప్రభుత్వం మద్యం షాపులను కేటాయించింది. పట్టణానికి చెందిన ఇద్దరు బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ఇందులో కూడా సిండికేట్ గా ప్రవేశించి అనామకులైన ఈడిగ కులానికి చెందిన ఇద్దరి పేర్లతో మద్యం షాపు ల కోసం దరఖాస్తు చేయించినట్లు తెలిసింది. వారి ప్లాన్ ప్రకారమే కిరికెర, చిలమత్తూరు మద్యం షాపులు వారికే లాటరీలో దక్కడం జరిగింది. దీంతో ఆ షాపుల కోసం టెండర్లు వేసిన నిజమైన ఈడిగ కులస్తులకు అన్యాయం జరిగింది. టెండర్లు దరఖాస్తు కు లక్షలాది రూపాయలు వెచ్చించి వీరు నష్టపోయారు. రాష్ట్ర ప్రభుత్వ సదుద్దేశాన్ని ఈ రకంగా అభాసుపాలు చేశారని ఈడిగ కులానికి చెందిన పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా హిందూపురం పట్టణానికి చెందిన మద్యం షాపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈడిగ ప్రశాంత్ గౌడ్ కు లాటరీలో దక్కడం విశేషం.

చురుగ్గా శ్రీ నరసింహుని ఆలయ నిర్మాణం

హిందూపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నిర్మాణం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మాఘమాసం సోమ వారం సందర్భంగా నిర్మాణ ప్రదేశంలో పాద పద్మాల శిలలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ రమేష్ హాజరయ్యారు, ఆలయ కమిటీ సభ్యులు నిమ్మకాయల రాము కౌన్సిలర్ రాఘవేంద్ర, ఆకుల సూర్యనారా యణ, ఇంజనీర్ సుధాకర్ లతోపాటు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జే పి కే రాము, భాస్కర్, కౌన్సిలర్ సతీష్, బిఎస్‌టి అప్పిస్వామి పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయండి

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

హిందూపురం మున్సిపాలిటీ ఏడవ వార్డు ముక్కిడిపేటలో సోమవారం హిందూ పురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ పర్యటించారు ఈ సందర్భంగా వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించి పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు అదేవిధంగా వార్డులోని ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు మున్సిపల్ కార్యాలయంలో పలు వార్డుల ప్రజలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య మెహతా ఫౌండేషన్‌కు అవార్డు

అవార్డు అందుకుంటున్న దృశ్యం

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఆదిత్య మెహతా ఫౌండేషన్ కు ఎడ్యుకే షన్, స్కిల్ డెవలప్మెంట్ క్యాటగిరిలో పోర్బ్స్ ఇండియా దక్షిణ భారత్ 2024 అవార్డు లభిం చింది ఈ మేరకు కేరళ లోని కొచ్చిన్ లో ఆదిత్య మెహతా ఫౌండేషన్ సభ్యులు జెకె మెహతా, హిందూపురం పట్టణానికి చెందిన ఫౌండేషన్ డైరెక్టర్ గంగాధర్ ప్రసాద్ లు అవార్డు అందుకున్నారు.

గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి

గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి

గుడిబండ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

మండల కేంద్రం లోని మోరుబాగల్ గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్య కర్త గోవిందప్ప గృహప్రవేశానికి మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోవిందప్ప కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మాజీ ఎంపిటిసి పురుషోత్తం,రాజేంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ భీమరాజు, జయన్న, సన్నలింగప్ప,రవి, శ్రీకాంత్,కాంతరాజు, కమ్మరి తిప్పేస్వామి, శ్రీరామ్, దినేష్, నాయకులు పాల్గొన్నారు.

వాస్తవాలు విచారించి సత్వర న్యాయం చేయండి -జిల్లా ఎస్‌పి వి. రత్న

పుట్టపర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్ల పై చట్టపరిధిలో వాస్తవాలను విచారించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్‌పి వి.రత్న సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలు నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండి 58 పిటీషన్లు స్వీకరించారు. ఇందులో వృద్ధులు వికలాంగులు నడవలేని వారికి మరియు మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అర్జీలను పరిశీలించారు. భార్య, భర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్‌పి సంబంధిత పోలీసు అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యం - డిఆర్ఓ పార్థసారథి

పుట్టపర్తి (కల్చరల్) ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న డిఆర్ఓ పార్థసారథి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి విజయసారథి తెలియజేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా డిఆర్ఓ పాల్గొని ప్రజల నుండి సమస్యలతో కూడిన వినతులను స్వీకరించారు. డిప్యూటీ తాసిల్దార్ మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖ అధికారులతో డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ఆయా శాఖ అధికారుల బాధ్యతగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్దిష్ట కాల పరిమితిలో సమస్యలను పరిష్కరించాలని ఒకవేళ గడువు దాటినట్లయితే వెంటనే పై స్థాయి అధికారికి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. పుట్టపర్తి డివిజన్ కు సంబంధించి 46, పెనుగొండకు సంబంధించి 36, కదిరి 12, ధర్మవరం 31, మొత్తంగా వివిధ సమస్యలపై 123 వినతులను ప్రజలు సమర్పించినట్లు తెలియజేశారు.

ప్రథమ వార్షికోత్సవానికి ఆహ్వానం

దీపికకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

పట్టణంలోని మేళాపురం ధన రోడ్డు లో ఉన్న 27 అడుగుల ఏకశిల శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం స్థాపించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈనెల 13వ తేదీ ప్రథమ వార్షికోత్సవం పూజా కార్యక్రమాలకు ఆలయ కమిటీ సభ్యులు హిందూపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, వేణు రెడ్డిలకు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పీఏ బాలాజీ లకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

టిటిడి ఆధ్వర్యంలో మండపం నిర్మాణానికి భూమిపూజ

గుత్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

భూమిపూజ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని బండగేరి ప్రాంతంలో పులిగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానంలో మండపం నిర్మాణం కోసం సోమవారం భూమిపూజ నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఈ నిర్మాణానికి 11.50 లక్షల రూపాయలు కేటాయించింది. ఈ మేరకు టిడిపి పట్టణ అధ్యక్షులు ఎంకె చౌదరి, వాల్మీకి సంఘం అధ్యక్షులు పిన్నెల్లి కృష్ణయ్య భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రామకృష్ణ, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్య పరిష్కారంకు చర్యలు..ఏఈ

డి.హిరేహాళ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:

వేసవికాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదురుకోకుండా సమస్య పరిష్కారంకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టనున్నట్లు మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ తెలిపారు. సోమవారం ఓ ప్రకటన ద్వారా సమాచారం అందిస్తూ డి.హిరేహాళ్ మండల పరిధిలోని 16 పంచాయితీల పరిధిలో ఉన్న చేత పంపులకు పరమ్మత్తుల కల్పించి సమస్యను పరిష్కరించేందుకు ఈ నెల 12 నుండి 22 కొరకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు ఏఈ వివరించారు. మండల పరిధిలో 120 చేతి పంపులు ఉన్నాయని వాటిలో 70 చేతి పంపులు దాకా త్రాగునీరు అందిస్తూన్నాయని మరో 50 చేతి పంపులు మరమ్మత్తులకు వచ్చాయని ఆ చేతి పంపులకు మరమ్మత్తులు కల్పించి 16 పంచాయితీల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు వేసవి తాపం కలగకుండా ప్రజలు త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కోకుండా త్రాగునీరు అందిసానతమని ఆయన చెప్పారు.

ఎస్‌పిఎస్ జూనియర్ కళాశాలలో ఉచిత కంటి వైద్యశిబిరం

వైద్యపరీక్షలను పర్యవేక్షిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్‌పిఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో సోమవారం పేస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో కరస్పాండెంట్ కెంపుల లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్యశిబిరంలో దాదాపు 150 మందికిపైగా పాల్గొన్నారు. మెరుగైన కంటి చూపుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఏపి స్టేట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సంతోష్‌కుమార్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఈ నెల 6 నుంచి 8వ తేది వరకు శ్రీకాకుళం జిల్లాలో జరిగే ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహా సభల్లో నిరుద్యోగుల సమస్యలపైన, ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ, ఉపాధిని నెలకొల్పే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని, కల్తీ ఆహారాలను నియంత్రించాలని, వాలంటీర్ వ్యవస్థను కొనసాగించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయాలని, పెండింగ్‌లోని అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న లక్ష 30 ఉద్యోగాలను భర్తీ చేయాలని, 50 వేలతో మెగా డిఎస్సీ నిర్వహించాలని, తదితర డిమాండ్లను తీర్మానించారు.

అనంతరం ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న సంతోష్‌కుమార్‌ను గత 13 ఏళ్లుగా నిరుద్యోగ సమస్యలపైన, అన్ని నిత్యం ప్రజా సమస్యలపైన గల మెతుతు పోరాటాలు చేయడాన్ని గుర్తించి ఆంధ్రప్రదేశ్ అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర నాయకత్వం కలిసి ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నిక చేయడం జరిగింది. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ఏఐవైఎఫ్ సిపిఐ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ నిరుద్యోగ సమస్యలపై పోరా టం అనునిత్యం తను కొనసాగి స్తానన్నారు.

ఏఐవైఎఫ్ ఏపి స్టేట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్

నియోజకవర్గ కేంద్రాన్ని మరిచిన హైవే అధికారులు
- రోడ్డు సదుపాయం లేక ఇబ్బందిపడుతున్న ప్రజలు - అఖిల పక్ష పార్టీ నేతలు

.శింగనమల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గ కేంద్రాన్ని హైవే అధికారులు మరచి హైవే అధికారులు రహదారిని లేకుండా చేశారని ప్రజలు శింగనమల మండలానికి రోడ్డు సదుపాయం లేక నేడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అఖిల పక్ష పార్టీ నేతలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో అఖిల పక్ష పార్టీ నేతలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్, తెలుగు దేశం పార్టీ జిల్లా నాయకులు సి.వెంకటేష్, జై భీమ్ రామాంజినేయులు, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు కదిరప్పల ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహజంచారు. అనంతరం తహశృల్దారుకి గులాబి పూలను అందించి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జాతీయ రహ దారి అధికారులు శింగనమలను చిన్నచూపు చూడటం సమంజసం కాదని, మండల ప్రజలు హైవే పైకి ఎలా వెళ్లాలో అర్థం కాని పరి స్థితులు నెలకొన్నాయని, భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. తక్షణమే హైవే అధికారులు చొరవ తీసుకుని ప్రజలకు సురక్షితంగా హైవే మీదికి వెళ్లే విధంగా రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హైవే అధికారుల తీరు సరిగా లేదని మా ప్రాంతంలోనే గుట్టలు తవ్వి, అక్రమంగా మట్టిని తవ్వి, శ్రీ రంగరాయల నీటని వాడుకుని ,చివరికి నియో జకవ ర్గానికి రహదారి లేకుండా తీవ్ర అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శింగనమలకు అండర్ బైపాస్ రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకటరెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి మధుయాదవ్, చేనేత మధు, మునిస్వామి, ఓబుళపతి, ఎమ్మార్పిఎస్ నాయకులు ఓబులేసు, ముంతా సురేష్, నాంప్ప, రామసు బ్బారెడ్డి, భయన్న, రామాంజినేయులు, రూప్లా నాయక్, జయరామ్‌నాయక్, చికెన్ బాషా, ఎమ్మార్పిఎస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అఖిల పక్ష పార్టీల నాయకులు

తహశీల్దారుకు గులాబి పూలు ఇస్తున్న అఖిల పక్ష పార్టీల నేతలు

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటు

రాప్తాడు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

9వ తేది ఆదివారం విజయవాడలో జరిగిన గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాల సమావేశంలో 26 గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయి. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ఐక్య కార్యచరణ సమితిని ఏర్పాటు చేశారు. ఈ ఐక్య కార్యచరణ సమితి ఛైర్మన్‌గా డాక్టర్ భీమిరెడ్డి అంజనరెడ్డిని ఎన్నుకొన్నారు. జిల్లాకు చెందిన మోపూరి శ్రీనివాసులు ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎంపికయ్యారు. శ్రీనివాస్‌ను పలువురు సచివాలయం ఉద్యోగులు అభినందించారు. సెక్రెటరీ జనరల్‌గా కూన వెంకట సత్యనారాయణ, ట్రెజరర్‌గా మురళీబాబు, వైస్ చైర్మన్గఆ మహాలక్ష్మి, మధులత, ఆరుణకుమారి ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గుడి నాగరాజు, కిషోర్, మోపూరి శ్రీనివాసులు, పబ్లిసిటీ సెక్రెటరీగా అశ్వర్థ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జేఏసి చైర్మన్ డాక్టర్ భీమిరెడ్డి అంజన రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చినటువంటి రేషనలైజేషన్ ప్రక్రియ కారణంగా ఉద్యోగులలో తీవ్ర ఆందోళన నెలకొని ఉందని, రేషనలైజేషన్ ప్రక్రి య జరిపే ముందు గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగ సంఘాలతో చర్చించి క్షేత్రస్థాయి వాస్తవ పరి స్థితులను పరిగణ లోకి తీసుకొని తరువాతే నిర్ణయం తీసుకోవాలని కోరారు.

భీమిరెడ్డి అంజన రెడ్డి

శ్రీనివాసులు

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటమే ప్రభుత్వ లక్ష్యం
ఖాదర్‌పేటలో ప్రభుత్వ కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

పామిడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రైతుల జీవితాల్లో సంతోసాన్ని నింపుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటమే ప్రభుత్వ లక్ష్యం అని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, సీనియర్ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవ పేర్కొన్నారు. మండల పరిదిలోని ఖాదర్‌పేటలో సోమవారం ప్రభుత్వ కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర మాట్లాడుతూ క్వింటా కందులు రూ.7550ల ప్రకారం ఏపి మార్కుఫెడ్ అధికారులు కొనుగోలు చేస్తారని తెలిపారు. కోనుగోలు ప్రక్రియను అనంతపురం ఏపి మార్కు ఫెడ్ ఆద్వర్యంలో ఏపి మాస్ పార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ వారు నిర్వహి స్తారన్నారు. 2024 ఖరీఫ్‌లో కంది పంటను సాగు చేసిన రైతులు సంబ ంధిత రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని తమ పంటకోత అనంతరం 12 శాతం తేమ కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలని, మండల వ్యాప్తింగా ఇప్పటివరకూ 214 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మరింత సమాచారం కోసం సంబందిత రైతు సేవా కేంద్రాలను సంప్రదిం చాలని తెలియజేశారు. కంది పంటను సాగు చేసిన రైతులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి పాటుపడుతుం దన్నారు. పంటల సాగులో రైతులు ఆశించిన దిగుబడులు సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచు సుశీలమ్మ, ఎంపీటీసి సభ్యులు మజ్జిగ రాజశేఖర్, ఏఈఓ శ్రీనివాస్, టిడిపి నాయకులు పెరమసాని రామాం జనేయులు, కరూరు శివశంకర్, బొమ్మా మోహన్, సోమనాథ్‌రెడ్డి, ఎంపీఈ ఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

ఘంటసాల రాష్ట్ర అవార్డు ప్రధానోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఫిబ్రవరి 11వ తేదిన మధుర గాయకులు ఘంటసాల 51వ వర్ధంతి సందర్భంగా పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభారతి అనంతపురం వారు ఘంటసాల రాష్ట్ర అవార్డు ప్రధానోత్స వం,సంగీత విభ్రావరిని ఏర్పాటు చేయడమైందని నిర్వాహకులు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సుగుమంచి సురేష్‌బాబు,మారుతి ప్రసాద్ నాయుడులు తెలిపారు. ఈ సంవత్స రం అవార్డు గ్రహీతగా హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఘంటసాల నాయకులు టి.బాలకామేశ్వరరావుకి అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై అవార్డును ఆయన చేతుల మీదుగా అందించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన మానవతా వాది సేవాతత్పరుడు ఉపాధ్యాయుడు బద్దేనాయక్‌కి సేవా పురస్కార సత్కారం చేస్తున్నామని, అలాగే సంగీత కళా పక్షాన సంధ్యా మూర్తిని సన్మానిస్తున్నామని, నగరంలోని అన్ని కళామ తల్లుల సంగీత సంస్థల ప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానిస్తున్నామని వారు తెలిపారు. అందుకు నగరంలోని ఘంటసాల అభిమానులు, కళాకారులు, సంగీత ప్రియులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, అనంతపురం క్లబ్‌లో 11వ తేదిన సాయంత్రం 5:30 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పుర ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఆదినారాయణ, ఉపాధ్యక్షులు సర్దార్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.సూర్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

ప్రపంచ పప్పు దినుసుల దినోత్సవం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డిటి చైర్మన్ తిప్పేస్వామి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

నగరంలో కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల (స్వత ంత్ర పత్తి)లో సోమవారం వృక్ష శాస్త్ర ఆధ్వర్యంలో ఘనంగా పప్పు దినుసుల దినోత్స వం కార్యక్రమం నిర్వహించడం జరిగి ంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్డిటి చైర్మన్ తిప్పేస్వామి మాట్లాడు తూ.. నేటి జీవన విధానములో శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతోపాటు మానవుల జీవన విధానాలు రోజురోజుకు మార్పు చెందిన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, పప్పు దినుసుల, వాడ కం వల్ల, జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే పప్పు దినుసులు తప్పనిసరి అని వివరించారు. ప్రిన్సిపాల్ కెసి సత్య లత మాట్లా డుతూ.. మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే, రోగ నిరోధక శక్తి పెరగాలన్నా పప్పు దినుసులు క్రమం తప్పకుండా తీసుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. అనంతరం వృక్షశాస్త్రి విభాగ అధిపతి డాక్టర్ సౌగంధిక మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యక్షుడు డాక్టర్ రమణనాయుడు మాట్లా డుతూ.. చికెన్, మటన్ కంటే నాలుగింతలు పప్పు దినుసులు మనకు కావా ల్సినంత ప్రోటీన్లను రోగ నిరోధక శక్తిని ఆరోగ్యాన్ని, ఆయుర్ధాయాన్ని, ఆయుష్షును, రోగాల భారిన పడకుండా, మధుమేహాన్ని నియంత్రించడంలో పప్పు దిను సుల ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హసీదా, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి రంగయ్య తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

సజావుగా సాగిన మద్యం షాపు లాటరీ ప్రక్రియ

లాటరీ ప్రక్రియ నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్

అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవా ర్తగీత కులాలకు మద్యం షాపులు కేటాయింపు లాటరీ ప్రక్రియ ద్వారా సజావుగా సాగింది సోమవారం జిల్లా పరిషత్ ప్రాంగణంలోని సమావేశ మంది రంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆధ్వర్య ంలో లాటరీ జరిగింది 14 షా పులకు గాను 11 షాపులకు 63 దరఖాస్తులు రాగా జాయింట్ కలెక్టర్ షాపుల వారీగా లాటరీ ప్రక్రియ నిర్వహించారు లాటరీ ద్వారా షాపులు కేటాయింపు పడిన వ్యక్తులు ప్రభు త్వానికి నిర్దేశించిన ఫీజు చెల్లించి ధృపత్రాలు పొందారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సూపరిండెంట్ మోహన్ రెడ్డి ఇతర ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ పై 14 నుంచి దేశవ్యాప్తంగా సదస్సులు
ఈ సదస్సులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని - వామపక్ష నాయకుల పిలుపు

అనంతపురం,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ విధి విధానాలను నిరసిస్తూ ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు సదస్సులు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వామ పక్ష నాయకులు పిలుపునిచ్చారు. సిపిఐ ప్రధాన కార్యాలయంలో సోమవా రం వామపక్ష నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నాగరాజు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం గొప్పల బడ్జెట్ అని పేర్కొన్నారు. 12 లక్షల ఆదాయం ఉన్నవారికి టాక్స్ వెసులు బాటు ఇస్తున్నామంటూ చెప్పడం కేంద్రానికి ఒక ఓటు బ్యాంకుగా పనికొచ్చిందన్నారు. ఈనెల 14 నుంచి వారం రోజులపాటు దేశవ్యాప్తంగా విశ్వవిద్యా లయాలు, కళాశాలలో, గ్రామీణ, పట్టణాలలో సదస్సులు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బడ్జెట్ వ్యతిరేక విధానాలపై నిర్వహిస్తున్న సదస్సులో వ్యవసాయ, కార్మిక, పారిశ్రామిక, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప మాట్లాడుతూ... పేదలను నిర్మూలించే బడ్జెట్ అని అనేక గణంకాలు తెలియజేస్తున్నాయి అన్నారు. నిర్మల సీతారామన్ ఎనిమి దో సారి ఆర్థిక మంత్రిగా బడ్జెట్ లో ఎక్కువ శాతం కార్పొరేట్ శక్తులకు అను కూలంగా విధానాలు ఉన్నట్లు స్పష్టంగా బడ్జెట్లో కనబడుతోంది అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్లో కనబడు తోంది అన్నా రు. వ్యవసాయ రంగంలో ఇచ్చేటువంటి సబ్సిడీలు, అసలు బీమా పథకాన్ని బడ్జెట్లో పెట్టకపోవడం జరిగింద న్నారు. ప్రాంతాల్లో వలసలు పోకుండా నివారించడానికి బడ్జె ట్లో పెంచాల్సి ంది పోయి తగ్గిం చే ప్రయత్నం చేశాం్నారు. కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ను సిపిఎం పార్టీ పూ ర్తిగా ఖండిస్తోం దన్నారు. సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నా నాగం ాజు మాట్లాడుతూ... కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆదాని అంబానీ అగర్వాల్‌కు ఉపయో గపడుతుందే తప్ప పేద రైతాంగానికి ప్రజలకు ఎటు వంటి ఉపయోగం లేదన్నారు. కేంద్ర ప్రభు త్వం అను సరిస్తున్న విధానాలు కార్మిక, రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో పడేసి ందన్నారు. కార్పొరేట్ రంగానికి వారు చేసిన అప్పులను ఎత్తివేసింది కానీ వ్యవసాయ రంగంలో రైతుల చేసిన అప్పులు ఎత్తివేయక పోవడానికి చ ఇది కేవలం కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని తెలుస్తోందన్నారు. 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నా బడ్జెట్ వ్యతిరేక విధానాల సదస్సుకు సిపిఎంఎల్ డెమోక్రసీ పార్టీ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు లింగమయ్య, కేశవరెడ్డి,నగర కార్యదర్శి శ్రీరాములు, నగర సహాయ కార్యద్ర్శి అలిపిర, సిపిఎం నాయకులు బాల రంగయ్య, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ (C.P.I.)

మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

దాతల సహకారంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి శ్రీకారం
త్రాగునీటి ట్యాంకు ప్రారంభం గజపతి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ
సిహెచ్‌సిని అన్నివిధాల అభివృద్ధి చేయటమే మా లక్ష్యం.. చిలకల రాజ్‌గోపాల్

పామిడి. ఫిబ్రవరి 10 ప్రబాతవార్త

దాతల సహకారంతో కమ్యూనిటి హెల్త్ సెంటర్ నందు అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజ్‌గోపాల్, పూజారి లక్ష్మిదేవి శ్రీకారం చుట్టారు. సిహెచ్‌సి నందు రోగులకు త్రాగునీటి వసతిని కల్పించేందుకు పట్టణానికి చెందిన శ్రీ సాయి హాస్పిటల్ నిర్వాహకులు చిలకల రాజ్‌గోపాల్, బేల్దార్ షేక్షావలి సొంత నిధులతో పైప్‌లైన్ చేయించి నెలకొల్పిన త్రాగునీటి ట్యాంకును ప్రారంభించిన వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి పామిడికి చెందిన నక్కా తిరుమలేసు సొంత నిధులను వెచ్చించి నిర్మిస్తున్న గణపతి దేవాలయానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ సిహెచ్‌సి అభివృద్ధిలో బాగసాములైన దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారిని సత్కరించి మెమొంటోను అందజేశారు. అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజ్‌గోపాల్ మాట్లాడుతూ దాతల సహకారంతో సిహెచ్‌సిని అన్నివిధాల అభివృద్ధి చేస్తూ రోగులకు సౌకర్యాలను కల్పించేదుకు కృషి చేస్తున్నామని ఈనేపద్యంలో మొక్కటు నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించి రోగులు వారి బందువులు కూర్చోవటానికి బల్ల కుర్చీలను ఏర్పాటు చేసి అతిత్వరలోనే ప్రతిశుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కమలాధర్, హెడ్‌నర్స్ శివకుమారి, బిజేపి అద్యక్షులు అంజినాయక్, ఉప్పర సగర సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు లీలా మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

గణపతి దేవాలయానికి భూమిపూజ చేస్తున్న వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి

.అభివృద్ధికి సహకరిస్తున్న దాతను సత్కరిస్తున్న వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి.

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ.

నార్పల:ఫిబ్రవరి 10 ప్రభాతవార్త: నార్పల మండలం దుర్గం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రంలో నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధరాచర్ల సర్పంచ్ సాకే రామాంజనేయులు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ, నులి పురుగులు పేగుల్లోని పోషకాల ద్వారా అభివృద్ధి చెంది, అస్కారియాసిస్ వ్యాధికి దారి తీస్తాయని, ఇది చిన్నారుల్లో కడుపు నొప్పి, రక్తహీనత, పోషకాహార లోపం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలకు కారణమవు తుందని వివరించారు. కలుషితమైన ఆహారం కారణంగా నులిపురుగుల సమస్య పెరుగుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి, శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగార్జున రెడ్డి, ఉపాధ్యాయులు లీలిబీశి అమృతాంజలి, అంగన్వాడి టీచర్ బాలమ్మ, ఎద్దక్క, ఆశ కార్యకర్త వీర నారాయణమ్మ పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ దృశ్యం

నులిపురుగుల నివారణకు 400 ఎంజి మాత్రలు వేసుకోవాలి
- ఘనంగా జాతీయ నులిపురుగులు దినోత్సవం

మాట్లాడుతున్న ఎంఈఓ మల్లికార్జున

ఆల్‌బెండజోల్ మాత్రలను విద్యార్థులకు వేస్తున్న దృశ్యం

రాప్తాడు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలోభాగంగా వైద్య అధికారి శివకృష్ణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్‌లో విద్యార్థిని విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లికార్జున మాట్లాడుతూ.. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్స వం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆల్బఎండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. మనిషి జీర్ణాశయ గోడలను అంటుకొని నులి పురుగులు కుంకి పురుగులు ఏలికపాములు పరాన్నజీవులు ఉంటాయని తెలిపారు. మనిషి భుజించిన ఆహారాన్ని ఈ పరాన్న జీవులు తిని ముఖ్యంగా విద్యార్థులను శారీరకంగా ఎదగకుండా అనారోగ్యం కలుగచేస్తాయన్నారు. నులిపురుగుల నిర్మూలనకు 400 ఎంజి మాత్రలను వేసుకోవడం ద్వారా నులిపురుగులను నిర్మూలించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లీలావతి, ఆశలు చంద్రకళ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఎస్ఐ నగేష్‌కు ఘనంగా సత్కారం

శింగనమల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఇంటెలిజెన్స్‌లో పని చేస్తూ ఇటీవల ఎస్ఐగా పదోన్నతి పొందిన నగేష్‌ను జిల్లా కేంద్రంలోని చెరువుకట్ట వద్దగల సాయిబాబా ఆలయం వద్ద సోమవారం జనసేన పార్టీ మండల కన్వీనర్ తోటా ఓబులేసు, నాయకులు మద్దిలేటి రెడ్డి, గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ కులస్తులు, పాతూరు ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఎస్ఐ నగేష్‌కు శాలువాతో సత్కరించి పూలబొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఐ నగేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోండి
- ఏఓ అన్వేష్‌కుమార్

శింగనమల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు, రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామంలో భూమి గల రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత భూమిగల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. పిఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సు రెన్స్, సబ్సిడి విత్తనం, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంట ఉత్పత్తుల అమ్మకాలు తదితర పనులకు తప్పనిసరిగా రైతు గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఇందుకు రైతులు వారి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డుకు అనుసంధానమైన మొబైల్ నెంబర్‌తో రైతు సేవా కేంద్రంలో ఉన్న వ్యవసాయ సిబ్బందిని కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.

ఏఓ అన్వేష్‌కుమార్

విద్యార్థులు పరిశుభ్రతను పాటించండి
- తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్

శింగనమల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రత, బహిరంగ ప్రదేశాలకు వెళ్లినప్పుడు పాదరక్షలు ధరించాలని, శుభ్రమైన ఆహార పదార్థాలు, కూరగాయలు వాడాలని, తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ తెలిపారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శంకర్‌నాయక్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపాలను నివారించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాత్రలు వేస్తున్న డాక్టర్ శంకర్‌నాయక్

CHANGE OF NAME
[illegible]

వ్యవసాయ మార్కెట్ కమిటి, హిందూపురం.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 41/UDC/2025. తేది : 10.02.2025

వ్యవసాయ మార్కెట్ కమిటి, హిందూపురం మార్కెట్ యార్డు యందు జరుగుచున్న ఫలహార, భోజనశాల (Canteen-1&2) సంవత్సరము పాటు (14.02.2025 నుండి 13.02.2026 వరకు) నిర్వహించుటకు షీల్డు టెండర్లు పిలువబడును. ధరవత్తు మొత్తమును **SECRETARY, AGRICULTURAL MARKET COMMITTEE, HINDUPUR** వారి పేరు మీద డిమాండ్ డ్రాఫ్టు తీసి మీ పేరును నమోదు చేసుకొనవలెను. మిగతా వివరముల కొరకు తేది: 10.02.2025 నుండి 12.02.2025 వరకు కార్యాలయపు పనివేళల నందు ఉదయము 10.00 గంాల నుండి సాయంత్రము 5.00 గంాల వరకు టెండర్ షెడ్యూల్ కొరకు సంప్రదించగలరు.

షీల్డు టెండర్ల ఓపెన్ తేది: 13.02.2025 మధ్యాహ్నము 03.00 గంాలకు నిర్వహించబడును.

వ.నెం.	టెండరుపేరు	ధరావత్తు మొత్తం
1.	మార్కెట్ యార్డు, హిందూపురం నందు క్యాంటీన్ నెం.I	70,000/-
2.	మార్కెట్ యార్డు, హిందూపురం నందు క్యాంటీన్ నెం. II	70,000/-

సదరు షీల్డు టెండర్లు ఆమోదించుటకు మరియు వాయిదా వేయుటకు శ్రీయుత ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప వారికి అధికారము కలదు.

సం// శ్రీ బి.శ్రీకాంత్ రెడ్డి
పర్సన్ ఇన్‌చార్జ్
వ్యవసాయ మార్కెట్ కమిటి హిందూపురం.

సం// శ్రీ జి.చంద్రమౌళి
ప్రత్యేక శ్రేణి కార్యదర్శి
వ్యవసాయ మార్కెట్ కమిటి హిందూపురం

కబ్జా కోరల్లో ఉన్న మున్సిపల్ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటాం

నగరపాలక సంస్థ గ్రీవెన్స్ లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న అనం తపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యేమున్సిపల్ స్థలాల కబ్జాతో పాటు పలు అంశాలపై ఫిర్యాదులుప్రతి ఒక్కరితో ఓపిగ్గా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యేడ్రైనేజీ, స్ట్రీట్ లైట్ల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని అధికారులకు ఆదేశంసెంట్రల్ పార్క్ స్థలం కబ్జాకు గురైందని గ్రీవెన్స్ లో ఫిర్యాదువెంటనే సర్వే చేసి..కబ్జా కోరల నుంచి విడిస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసన్నాయపల్లి వద్ద 20ఎకరాల మున్సిపల్ స్థలం ఆక్రమణలకు గురైందివెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు ఆదేశంఅర్బన్ పరిధిలోని 4పంచాయతీల్లో నేటికీ తాగునీటి సమస్య ఉందిగత ప్రభుత్వంలో ప్రజా సమస్యల్ని ఏమాత్రం పట్టించుకోలేదుతాగునీటి అవసరాలు తీర్చేందుకు 60ఎం.ఎల్.డి. ప్లాంట్ ను ఏర్పాటు చేశాంప్రస్తుతం టెస్టింగ్ దశలో ఉంది.. త్వర లోనే నీటి సమస్య తీరుతు ందికూటమి ప్రభుత్వం వచ్చా కనే ప్రజల సమస్యలు పరిష్క రిస్తున్నాంసీఎం చంద్రబాబు సహకారంతో నియోజక వర్గా న్ని అభివృద్ధి చేస్తున్నాం ఎమ్మెల్యే సూచన మేరకు సమ స్యల్ని పరిష్కరిస్తాం.. కమిష నర్ బాలస్వామి.

విద్యార్థులు శుభ్రత పాటిస్తూ జీవనం కొనసాగించాలి

నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బడి పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను వేస్తున్న ఎమ్మెల్యే

సత్యసాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

విద్యార్థులు శుభ్రత పాటిస్తూ జీవనం సాగించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమములో బాగంగా యనుములపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి పుట్టపర్తి నియోజక వర్గ శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి, విధ్యార్థినులకు నులి పురుగులు నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు తన చేతుల మీదుగా మింగించారు. నులి పురుగుల నిర్మూలన పై అవగాహన కల్పిస్తూ పిల్లలు ఆరోగ్యవంతమైన జీవనం కోసం నులి పురుగుల నిర్మూలన ఎంతో అవసరమని, పిల్లలు రక్త హీనత,పోషకాహార లోపం, శారీరక మానసిక ఎదుగుదల లోపాలు నివారించవచ్చునన్నారు. నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు విరేచనాలు, బరువు తగ్గడం మొదలగు వాటి బారిన పడకుండా ఉండవచ్చు అన్నారు. గోళ్ళనుచిన్నవిగా, శుభ్రముగా ఉంచుకొనవలెనని, ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగవలెనని, ఆహారము పై ఎప్పుడు కప్పి ఉంచవలెనని, కూరగాయలు, పళ్ళు శుభ్రమైన నీటితో కడిగిన తరువాతే ఉపయోగించు కొనవలెనని, ఏదైనా తినకముందు, తిన్న తరువాత,మరుగు దొడ్డి వాడిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రము చేసుకోవాలన్నారు. పరిసరాలను శుభ్రముగా ఉంచుకొనీ, బయట తిరిగేట ప్పుడు బూట్లు/ చెప్పులు ధరించవలెనని, బహిరంగ ప్రదేశాలలో మలావి సర్జన చేయరాదని, ఎప్పుడు మరుగు దొడ్డిని ఉప యోగించి తగు జాగ్రత్తలు పాటించి ఆరోగ్య వంతమైన జీవనము సాగించాని తెలియ పరిచారు. ఈ కార్యక్ర 1 నుండి 19 సంవత్సరముల వయ స్సు గల పిల్లలందరికి అంగన వాడి కేంద్రములలో, అన్ని పాఠశాల యందు, అన్నికళాశాలల యందు, మరియు పాటశాలకు వెళ్లకుండా ఉండే వారికి 10 న పాఠశాలకు ఈ రోజు రాని వారికి 17 వ తేదీ మాత్రలు వేస్తార ని తెలిపారు. ఈ కార్యక్రమములో శ్రీ సత్య సాయి జిల్లా ఎన్ సి డి,ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత, వైద్యాధికార్లు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ మునీ చంద్రిక, డాక్టర్ సౌమ్య, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్, ఆరోగ్య కార్యకర్తలు పరిమళ,సుహాసిని ఆశా కార్యకర్తలు ముత్యాలమ్మ, శంకరమ్మ,రాధమ్మ పాల్గొన్నారు.

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం ..!

ో ప్రజల నుండి వినతి పత్రాలను తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ చేతన్ .ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ జనవరి 10 ప్రభాతవార్త,

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతన్, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పాల్గొన్నారు, సోమవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వ్యవసాయ గోడౌన్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ . టీటీడీ బోర్డు మెంబర్ ,ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు .మాట్లాడుతూ: ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఆ దిశగా ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నామని వారు పేర్కొన్నారు.. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి గ్రీవెన్స్ ను నిర్వహిస్తు న్నామన్నారు.. ప్రజలు తమ సమస్యలను ఇటువంటి పరిష్కార వేదికల ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని సకాలంలో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి 458 అర్జీలు స్వీకరించమని తెలిపారు , నియోజకవర్గంలో ఆగలి , మండలం మడకశిర మండలం ఆర్.అనంతపురం గ్రామాలలో మెగా పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీన్ చేసిందని తెలిపారు , నియోజకవర్గంలో ప్రభుత్వ భూమిని గుర్తించి నివేదికలు సిద్ధం చేయమని అధికారులకు సూచించారు, ప్రతీ ఒక్కరి సమస్యను వారు ఓపిగ్గా సావధానంగా విని వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించారు.. అధికారు లంతా ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించడానికి ఏ మాత్రం అలసత్వం వహించినా సహించేది లేదన్నారు.. ప్రజలకు సంబంధించి పారదర్శకమైన సేవలు అందించాలని వారు అధికారుల కు ఆదేశించారు.. సమస్యల పరిష్కారం కొరకు క్షేత్ర స్థాయి అధికారులతో నిరంతర సమ న్వయం అవసరమన్నారు. ఆర్జీ అందిన వెంటనే క్షుణంగా పరిశీలించి, సంబంధిత అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకొం టూ నాణ్యతతో పరిష్కరి ంచాలని సూచించడం జరిగింద ని తెలిపారు. ఈరోజు ఎస్పీడీసీ ఎల్, డిపిఒ, హౌసింగ్, ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ అధిక సంఖ్యలో విన తులు స్వీకరించడం జరిగిం దన్నా రు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ జెడి. పద్మా వతి,తిశిలీశి శిదీ సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, హౌసి ంగ్ పిడి.వెంకటరమణారెడ్డి, ల్యాండ్ సర్వే ఏడి . విజయశాంతి భా య్, ఉమ్మడి జిల్లా డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, ఎల్ డి ఎం . రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మ త్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెచ్ఓ . తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జిల్లా క్రీడల శాఖ అధికారి ఉదయ్ కుమార్, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , ఐసిడిఎస్ పిడి.వరలక్ష్మి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్,ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు . ప్రజలు .తదితరు లు పాల్గొన్నారు.

గోదావరి బరకచర్ల అనుసంధాన పథకాన్ని విరమించుకోవాలని ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి

పోలవరం సోమశిల పథకాన్ని చేపట్టండి కృష్ణ యాజమాన్య బోర్డును కర్నూలుకు తరలించాలి

పాలక ప్రభుత్వాలకు విజయవాడ సభ డిమాండ్

లక్ష్మీనారాయణ మాట్లాడుతున్న దృశ్యం.

అనంతపురం, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త బ్యూరో

బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు ఈ ఏడాది ఫిబ్రవరి 1921 తేదీలలో జరుగనున్న విచారణలో కృష్ణా జలాలపై ఆంధ్రప్రదేశ్ హక్కులను పరిరక్షించాలని, గోదావరి బనకచర్ల అనుసంధాన పథకాన్ని విరమించుకుని, గోదావరి కృష్ణా పెన్నా నదుల అనుసంధాన (పోలవరం సోమశిల) పథకాన్ని చేపట్టాల ని, కృష్ణా జలాలపై ఆధారపడి గడచిన మూడున్నర శతాబ్దాలుగా నిర్మాణంలో ఉన్న హంద్రీ నీవా, గాలేరు నగరి, వెలిగొండ, తెలుగు గంగ ప్రాజెక్టులకు 202526 వార్షిక బడ్జెట్ లో రు.10,000 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలను పూర్తి చేయాలని, జి.ఎన్.ఎస్.ఎస్. హెచ్.ఎన్.ఎస్.ఎస్. అనుసంధాన పథకాన్ని విరమించుకోవాలని, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014 మేరకు కృష్ణా యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని హైదరాబాదు నుండి కర్నూలుకు సత్వరం తరలించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సోమవారం విజయవాడలో శ్రీ అక్కినేని భవానీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ టి. లక్ష్మీనారాయణ విడివిడిగా ప్రవేశపెట్టిన తీర్మానాలపై చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించింది. రైతు సేవా సంస్థ, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక, రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో సభ జరిగింది. సభలో ప్రవేశపెట్టిన నాలుగు తీర్మానాలపై మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె.రామకృష్ణ, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు శ్రీ బొజ్జా ధశరథరా మిరెడ్డి, ఆంధ్రపదేశ్ రైతుసం ఘం సీనియర్ నాయకులు శ్రీ వై.కేశవరావు, ఆంధ్రపదేశ్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీ జి. ఈశ్వరయ్య సీపీఐ(యం) రాష్ట్ర నాయకులు శ్రీ. కృష్ణయ్య, శ్రీ బి.నారాయణ, శ్రీ రంగారా వు, ఒ.పి.డి.ఆర్. నాయకులు శ్రీ శ్రీనివాసులు, శ్రీ గంగిరెడ్డి, ఆళ్ళవెంకట గోపాలకృష్ణ, రమేష్, నీటి పారుదల రంగ (రిటైర్డ్) ప్రము ఖ ఇంజనీర్లు, వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు రాష్ట్ర నాయకులు, సామాజిక కార్యకర్తలు మాట్లాడారు. సభలో సిపిఐ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి అక్కినేని వనజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ శివాజీ, ఆంధ్రపదేశ్ రైతు సంఘం ప్రధా న కార్యదర్శి శ్రీ కె.వి.వి. ప్రసాద్, ఆజాద్, నార్ల వెంకటేశ్వరరావు, ఖిల భారత యువజన సమాఖ్య, జాతీయ కార్యదర్శి శ్రీ లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి అండగా ఉంటాం

నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మాజీ వైస్ ఎంపిపి వై.యస్.ఆర్.సిపి నాయకులు గవ్వల పరంధామ భౌతిక కాయానికి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి నివాళులు అర్పించారు. రాప్తాడు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి గవ్వల పరంధామ గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మరణించారు. సమాచారం అందుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వ యకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, గ్రామానికి వెళ్లి గవ్వల పరంధామ మృతదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఆగిపోయిన అన్ని పనులపై దృష్టి పెట్టండి

- నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంత నగర కమిషనర్‌తో సమావేశమైన నగర మేయర్

అనంతపురం,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

అనంతపురం నగరంలో గత కొద్ది రోజుల నుంచి పూర్తిస్థాయిలో కమిషనర్లు లేకపోవడంతో పనులన్నీ ఆగిపోయాయని ఆ పనులను వెంటనే ప్రారంభించాలని మేయర్ వసీం కమీషనర్‌కు సూచించారుసోమవారం మేయర్ ఛాంబర్‌లో కమిషనర్ బాలస్వామితో సమీక్ష సమావేశం నిర్వహించారునగరంలోని ప్రతి వీధిలోను కుక్కలతో ఇబ్బందిగా ఉందని వెంటనే కుక్కలకు ఆపరేషన్లు చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్యము మరింత మెరుగు పరచాల్సి న అవసరం ఉందన్నారు. వేసవి దగ్గర పడుతుం డడంతో అందుకు సంబంధించినటువంటి చేపట్టిన ముందస్తు ప్రణాళికలతో ఇంజనీరి ంగ్ సిబ్బందిని సిద్ధం చేయాలని ఆదేశించారు. గత కౌన్సిల్ సమా వేశంలో 30 ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకొని నగరంలో చెత్తను తరలించేందుకు ఆమో దించామని ఇప్పటిదాకా ట్రాక్టర్లు ఏర్పాటు చేయలేదన్నారు. 132 మంది అదనపు కార్మికులను ఎంపిక చేయాల్సి ఉండగా ఇప్పటిదాకా ఎంపిక చేయ లేదని వెంటనే ఎంపిక చేసి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలన్నా రు. అనంతపురం నగరంలో చా లా పనులకు టెండర్లు పిలి చారని ఇప్పటిదాకా అవి ప్రారంభించలేదని వెంటనే పను లు ప్రారంభించి ప్రజలకు సమస్య లు తీర్చాలన్నారు. లైట్లు కొను గోలు చేసిన ఇంకా చాలా ప్రాం తాల్లో లైట్లు ఏర్పాటు చేయలేదని లైట్లు ఏర్పాటు చేసి చీకట్లు తొలగిం చాలన్నారు. 2025 26 సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ను అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఆయా సెక్షన్ల అధికారులు వెంటనే సిద్ధం చేయాలని అందుకు సంబంధించిన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

బేవరేజెస్ గోదాములు ఎంతకాలం అద్దె గోదాములలో ఉంచుతారు

సిఐటియు జిల్లా నేత ఎస్ నాగేంద్ర కుమార్

అనంతపురం, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్ర బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ అనంతపురం ఉమ్మడి జిల్లా గోదాముల పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం దురదృష్టకరం ఉమ్మడి జిల్లాకు సంబంధించి మద్యం నిల్వ చేసే గోదాములు అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి గ్రామంలో నిర్మించారు. ఆరేళ్ల క్రితం పాత గోదా ములు అగ్నికి ఆహుతి కావడంతో లక్షల రూపాయల మద్యం కాలిపోవడం, ఆస్తి నష్టం జరిగింది. అప్పటి నుంచి బెవరేజస్ అధికారులు అద్దె గోదాముల్లోనే మద్యాన్ని నిల్వ చేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు ప్రతినెల లక్షరూపాయల భారం పడుతోంది. అధునాతన సౌకర్యా లతో నిర్మించిన గోదాములను ఇప్పటికీ ప్రారంభించకపోవడానికి కారణాలు ఏమిటని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ బేవరేజెస్ హమాలి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మన్నిల రామాంజనేయులు, సిఐటిటు జిల్లా ఉపాధ్యక్షులు ముత్తుజా, నగర నాయకులు ప్రసాద్ ల తో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారుల తమ వ్యక్తిగత ప్రయోజనాలకు ఆటంకంగా ఉన్న కారణంగా నూతన గోదాముల్లోకి వెళ్లడానికి ఇష్టం లేదనిపిస్తుంది. ప్రభుత్వానికి అద్దె భారం పూర్తిగా తగ్గాలంటే వెంటనే ప్రారంభించాలి. అన్ని రకాల సౌకర్యాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది ప్రభుత్వ ఆదాయానికి 12 లక్షల పైగా గండి పడుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారో ఇప్పటికైనా ప్రభుత్వం చెప్పాలన్నారు. ప్రైవేటు గోదాములు యాజమాన్యంతో కుమ్మక్కై ప్రభుత్వ గోదాముల్లోకి వెళ్లడానికి ఇష్టపడలేదని అర్థమవుతుందన్నారు.సోములదొడ్డి గ్రామ పంచాయతీ అశ్వర్థ నారాయణస్వామి దేవా లయ సమీపంలో మద్యం గోదాముల నిర్మాణానికి రూ.12 కోట్లు కేటా యించారు. కడపకు చెందిన ఓ గుత్తేదారుడికి ఆనాటి ప్రభుత్వ హయాంలో పనులు అప్పగించారు. టెండరు పిలిచి పనులు ఖరారు చేశారు. ప్రస్తుతం రూ.7.5 కోట్లను మాత్రమే ఖర్చు పెట్టి కొన్ని గోదాములు మాత్రమే పూర్తి చేశారు. ఇంకా ఎకరా భూమికి సంబంధించి న్యాయస్థానంలో కేసులు దాఖలు కావడంతో సగంలోనే ఆ పనులు నిలిచిపోయాయి. రూ. 4.5 కోట్ల రూపాయల పనులు పెండింగ్లో ఉన్నాయి. ప్రస్తుతం పూర్తి చేసిన గోదాముల్లో మద్యం నిల్వ చేసుకోవచ్చు. ఇప్పటి వరకు పూర్తయిన గోదాములు ప్రారంభించకపోవడంతో ప్రభుత్వంపై ప్రతి నెలా రూ. లక్షకు పైగా అద్దె భారం పడుతోంది. ఇప్పటివరకు 70 లక్షల రూపాయలు పైగా అద్దె చెల్లించారు. దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. స్థానికంగా హమాలీలకు కనీస సౌకర్యాలు కూలి రేట్లు పెంచాలని ప్రభుత్వానికి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రస్తుతం తడకలేరు సమీపంలో ఉన్న గోదా ముల్లో మద్యం నిల్వ చేస్తున్నారు. కార్మికులకు అవసరమైన సౌక ర్యాలు, లారీలు నిలుపుకోవడానికి అక్కడ గోదాములు అనువుగా లేదు. లారీలన్నీ రహదారిపైనే ఉంటున్నాయి. ఆఫీస్ నిర్వహణ సంబం ధించి అధికారులకు భవనాలు సక్రమంగా లేవు. రెండు జిల్లాల్లో ఉన్న మద్యం దుకాణాలకు ఇక్కడి నుంచే సరకును పంపిస్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే విచారణ చేసి ప్రభుత్వ గోదాముల్లోకి షిఫ్ట్ చేయాలని ప్రభుత్వం ఆదాయానికి గండి పడకుండా చూడాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మిక్చర్, చిప్స్ తయారీ కేంద్రాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

- తినుబండారాలు తయారు చేసే వ్యాపారులు నాణ్యత పాటించాలి

మిక్చర్, చిప్స్ తయారీ కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

అనంతపురం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ప్రసాద్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐలు కె.శ్రీనివాసులు, యు.సద్గురుడు, ఏఒ జె.వాసుప్రకాష్, డిసిపిఒ బి.సురేష్‌కుమార్, సిబ్బంది, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తితో కలిసి సోమవారం అనంతపురం పట్టణం, జిల్లాలోని మిక్చర్, చిప్స్ తయారీ కేంద్రాలు, కేటరింగ్ సర్వీస్ సెంటర్, వాటర్‌ప్లాంట్లను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా అపరిశుభ్రమైన వాతావరణం గమనించామని, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించడం, నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తున్నందున ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ ఏ సిటీ 1965 చట్టం ప్రకారం 70 వేల రూపాయల జరిమానా విధించామన్నారు.

అదేవిధంగా అపరిశుభ్రమైన వాతావరణం గురించి మెరుగు పరుచుటకై నోటీసులు జారీ చేశామని అదేవిధంగా ఇతర హోటల్, తినుబండారాలు, ఆహార, పానీయాల వ్యాపార సంస్థల యజమానులు కూడా శుభ్రత, ప్రభుత్వ నిబంధనలు పాటించని యెడల వారిపై కఠినమైన చర్యలను తీసుకుంటామని వారు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధన మేరకు వ్యాపారలావాదేవీలు నాణ్యమైన ప్రదేశంలో నిర్వహించాలని వారు తెలియచేశారు.

ఢిల్లీలో రిపబ్లిక్ డే పరేడ్‌లో ఎంపికైన క్యాడెట్‌లకు సన్మాన కార్యక్రమం

Government College (A) Ananthapuramu
Welcome to
Republic Day Parade
Participants of New Delhi
NCC
ఎన్‌సిసి క్యాడెట్లను సన్మానించిన దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల ఎన్‌సిసి రెండు యూనిట్ విభాగాలు (ఎస్‌డి అండ్ ఎస్‌డబ్ల్యూ) జనవరి 2025లోని ఢిల్లీలో రిపబ్లిక్ డే పరేడ్‌లో ఎంపికైన క్యాడెట్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమం అనంతపురంలోని ప్రభుత్వ కళాశాల (ఎ), అనంతపురంలోని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పద్మశ్రీ, నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా క్యాడెట్‌లను అభినందించడం, సత్కరించడం జరిగింది. సిఒఎల్, ఎఎస్ కులకర్ణి, కమాండ్ ఆఫీసర్, ఎన్‌సిసి6 (ఆంధ్రా) బెటాలియన్ ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని, ఆర్‌డిసి క్యాడెట్‌లను సత్కరించడం తరవాత ఎన్‌సిసి ప్రాముఖ్యతను క్యాడెట్‌లకు ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తర్వాత ఎన్‌సిసి నమోదు ద్వారా క్రమశిక్షణ, సమయపాలనను పెంపొంది ంచడం ద్వారా దేశం ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం, అవసరమైన ప్రజలకు సామాజిక సేవను అందించడం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఎన్‌సిసి యూనిట్ల సిటిఓలు డాక్టర్ ఎం.రామాంజినేయులు, జి.చిన్న వెంకటమ్మ, ఆర్‌డిసి క్యాడెలను అభినందించిన తరువాత తమ, ఎన్‌సిసి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ అభిప్రాయాలను పంచుకున్నారు. డాక్టర్ జితేంద్ర ఐక్యూఎసి కోఆర్డినేటర్, డాక్టర్ ఇ అహ్మద్, ఇంగ్లీష్ అధ్యాపకులు, డాక్టర్ కేశాలు, లైబ్రరీ సైన్సెస్ అధ్యాపకులు, డాక్టర్ జి.రాజశేఖర్, జువాలజీ అధ్యాపకులు, డాక్టర్ డిసి సుగప్ప, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు, డాక్టర్ బి బాలాజీ నాయక్, అర్థశాస్త్ర అధ్యాపకులు ఎంవిఎల్ నరసింహులు, హిందీ అధ్యాపకులు జె.రమేష్, తత్వశాస్త్ర అధ్యాపకులు, ఇతర అధ్యాపకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 57 పిటిషన్లు

అర్జీలను స్వీకరిస్తున్న అదనపు ఎస్‌పి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

జిల్లా ఎస్‌పి కార్యాలయం ఆవరణలోని పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు ఎస్‌పి డివి రమణమూర్తి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజల నుండి అదనపు ఎస్‌పి పిటిషన్లను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 57 పిటిషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.

ఈ ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించిన పరిష్కరించాలని ఆయన సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిఎస్‌పి ఎస్.మహబూబ్‌బాష, కోర్టు మానిటరింగ్ సిఐ వెంకటేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.